క్లుప్తంగా

హోంమంత్రిని బర్తరఫ్ చేయాలి

పీలేరు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తక్షణమే బర్తరఫ్ చేయాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమృతతేజ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అంబేడ్కర్ సర్కిల్ వద్ద అమిత్‌షా దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఉన్నతమైన రాజ్యాంగాన్ని అందించిన అంబేడ్కర్‌ను అవమానించేలా మాట్లాడడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు సాయిసంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ మ్యాథ్ డే

మదనపల్లె సిటీ : స్థానిక రామారావుకాలనీలోని బాపూజీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ మ్యాథ్ డేని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ప్రపంచ గణిత మేధావి రామానుజన్ గురించి వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు మదనపల్లె ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, నిమ్మనపల్లె ఎంఈఓ పద్మావతి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రఘు, ఉపాధ్యాయులు మురళీమోహన్, మేఘన, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి ఆచూకీ లభ్యం



ప్రకాష్ (ఫైల్)

కురబలకోట : మండలంలోని అంగళ్లు విశ్వం కళాశాల వద్ద శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో మృతి చెందిన వ్యక్తి ఆచూకీ లభ్యమైంది. మదనపల్లె పట్టణం రామారావు కాలనీకి చెందిన ప్రకాష్ (21)గా గుర్తించారు. ఇతను కురబలకోట మండలం అంగళ్లులో ఓ షెలూన్ షాపులో మూడేళ్లుగా పని చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి తెలిసినవాడైన శ్రీనివాసులతో కలసి మోటార్ సైకిల్‌పై ఇంటికి వెళుతుండగా ఎదురుగా వచ్చిన ఐషర్ వాహనం వీరిని ఢీకొంది. వెనుక కూర్చుని ఉన్న ప్రకాష్ అక్కడికక్కడే మృతి చెందారు. శ్రీనివాసులు గాయాలతో బయటపడ్డారు. ఐషర్ వాహనం ఢీకొట్టి వేగంగా వెళ్లిపోయినట్లు బాధితుడు చెబుతున్నాడు. మృత దేహాన్ని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి శనివారం పోస్టుమార్టం నిర్వహించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దిలిప్‌కుమార్ తెలిపారు

ఖాళీ బిందెలతో మహిళల ధర్నా



ఖాళీ బిందెలతో మహిళలు నిరసన

పెద్దతిప్పసముద్రం : తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానిక పొగసూరి వీధికి చెందిన మహిళలు శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ బోరు మోటారు కాలిపోయి నెల రోజులు కావస్తున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో తాము ఇక్కడకు వచ్చామని మహిళలు వాపోయారు. ఎట్టకేలకు ఎంపీడీఓ అబ్దుల్ కలాం ఆజాద్, పంచాయతీ కార్యదర్శి నిరసనకారులతో చర్చించారు. బోరు పైన విద్యుత్ తీగలు ఉన్నాయని, డిస్కం అధికారులతో మాట్లాడి బోరు మోటారును వెలికి తీసిన అనంతరం సమస్యను పరిష్కరిస్తామని చెప్పడంతో మహిళలు వెనుదిరిగారు.

గ్రామ కంఠం ఇళ్లపై హక్కులు

– డీపీఓ బాలకృష్ణారెడ్డి

బి.కొత్తకోట : గ్రామకంఠం భూముల్లో ఇళ్లు నిర్మించుకుని ఎలాంటి హక్కులు లేని వాళ్లకు స్వమిత్ర సర్వేతో హక్కులు కల్పించడం జరుగుతుందని జిల్లా పంచాయతీ అధికారి బాలకృష్ణారెడ్డి అన్నారు. శనివారం ఆయన మండలంలోని గోళ్లపల్లె సచివాలయంలో పమచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సమీక్షించిన ఆయన స్వమిత్ర సర్వే వేగవంతం చేయాలని కోరారు. పంచాయతీల్లో పన్నుల వసూళ్లు, రక్షిత నీటి పథకాలను శుభ్రం చేయడం, పారిశుద్ధ్యం పనులపై నిత్యం పర్యవేక్షణ ఉండాలని కోరారు. కార్యదర్శులు పంచాయతీల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. డీఎల్‌పీఓ నాగరాజు, ఇన్‌చార్జ్ ఈఓపీఆర్‌డి దిలీప్, కార్యదర్శులు పాల్గొన్నారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు


మదనపల్లె సిటీ : స్థానిక అమ్మచెరువుమిట్ట వద్దనున్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ ట్రీ, పశువులపాకలను అలంకరించారు. క్రిస్మస్ గురించి వెలుగు సెక్రటరీ ఉదయమోహన్‌రెడ్డి వివరించారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనా కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

మాలేనత్తంలో రెవెన్యూ సదస్సులు

రామసముద్రం : మండలంలోని మాలేనత్తం గ్రామ పంచాయతీలో తహసీల్దార్ నిర్మలా దేవి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు తమ భూములు పరిష్కారానికి గ్రామ రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలకు సంబంధించిన పత్రాలు ఇచ్చి నమోదు చేసుకోవాలన్నారు. 48 అర్జీలు వచ్చాయని త్వరగా పరిస్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండూరు శ్రీనాథ్ రెడ్డి, టీడీపీ యువ నాయకుడు రూపేష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మండల సర్వేయర్ నాగరాజు, ఆర్ఐ వసీం అక్రమ్, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమమంటే గుర్తొచ్చేది జగనన్నే

- ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు
- సేవాకార్యక్రమాలతో అభిమానాన్ని చాటుకున్న నాయకులు, కార్యకర్తలు



మదనపల్లె : కేక్ కట్‌చేస్తున్న నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి తదితరులు



వైఎస్సార్‌సీపీ నాయకులతో ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి



కురబలకోట: నార్లపల్లె క్రాస్‌లో..



రామసముద్రంలో..



నిమ్మనపల్లె: రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ



పీలేరులో కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు



కలికిరి : వృద్ధాశ్రమంలో అన్నదానం



గుర్రంకొండలో కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ తదితరులు



వాల్మీకిపురం: రోగులకు పండ్లు పంపిణీ

మదనపల్లె : రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకు మరే ముఖ్యమంత్రి ప్రవేశపెట్టని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సంక్షేమమంటే గుర్తొచ్చేలా జగనన్న పేదల గుండెల్లో గూడు కట్టుకున్నారని వైఎస్సార్ సీపీ సమన్వయకర్త నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. వైఎస్సార్ సీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఏపీఎండీసీ మాజీ చైర్‌పర్సన్ షమీంఅస్లాం, మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకాచలపతి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు బాబ్‌జాన్, లియాఖత్ అలీ, నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ దండు కరుణాకర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు వెలుగుచంద్ర, ఆనందపార్థసారథి, బోర్‌వెల్‌మహేష్, జన్నేరాజేంద్రనాయుడు, పాల్ బాలాజీ, కోటూరిఈశ్వర్, సురేంద్ర, మస్తాన్‌రెడ్డి, ఎన్ఆర్ఐ దండుశేఖర్‌రెడ్డి ఆర్టీఏ నూర్, మల్లికార్జున, ఎస్.ఇర్ఫాన్‌ఖాన్, గుండ్లూరురఫీ, మునిశేఖర్, కొత్తపల్లెమహేష్, మయూరిరఘునాథరెడ్డి, జగన్నాథరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, జీ.వి.ప్రసాద్, అపర్ణ, కౌన్సిలర్లు ఈశ్వర్ నాయక్, మేస్త్రీశ్రీనివాసులు, ఆర్.వి.శివారెడ్డి, డిష్‌రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

–14వవార్డు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జిల్లా వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా, కౌన్సిలర్ షబానా ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే కోటవారిపల్లె గ్రామప్రజల ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

– బసినికొండ కూరపర్తి సాయి చైతన్యస్రవంతి ఎడ్యుకేషన్, ఛారిటబుల్ ట్రస్ట్ అనాథ ఆశ్రమంలో ఎన్ఆర్ఐ దండుశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలు నిర్వహించారు. దండు ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆశ్రమానికి రూ.28వేలు విలువచేసే రిఫ్రిజిరేటర్‌ను జగనన్న జన్మదిన కానుకగా అందజేశారు.

రామసముద్రంలో..

రామసముద్రం : మండల కేంద్రంలో శనివారం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చెంబకూరులో పంచాయతీ అభివృద్ధి కమిటీ చైర్మన్ జికె. చంద్ర ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ నరేష్ రెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు కేశవ రెడ్డి, ఎంపీపీ కుసుమ కుమారి, జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి, భాస్కర్ గౌడ్, దొడ్డిపల్లె ఆనంద, గెవన్న, కష్టారెడ్డి, తిప్పారాజు, విజయరాజు, విశ్వనాథ రెడ్డి, సుబ్బారెడ్డి, రాధారెడ్డి, డాక్టర్ ప్రకాష్, తిమ్మారెడ్డి, రెడ్డెప్ప నాయుడు, ఉదయ్ శంకర్ రెడ్డి, దర్శన్, ఉప సర్పంచ్ మస్తాన్, జీకే చంద్ర, కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

నిమ్మనపల్లెలో..

నిమ్మనపల్లె : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడానికి పోలీసులు అడుగడుగున ఆంక్షలు విధించారు. శనివారం వైఎస్ఆర్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మేపల్లి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ నరసింహులు, సీనియర్ నాయకులు ఆర్ఐ రమణారెడ్డి, సర్పంచులు పాల్గొనగా, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు రామారావు ఆధ్వర్యంలో విద్యార్థులకు, అట్లలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ జయప్రకాష్ రెడ్డి, సర్పంచులు మహాదేవరెడ్డి, ఉషారాణి, చెంద్రాయుడు, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, నాయకులు రామ్మోహన్ రెడ్డి, నరసింహారెడ్డి, ఎరయ్య, హోటల్ రఫీ, మదన్ మోహన్ రెడ్డి, దయాకర్ రెడ్డి, ఉదయ శేఖర్ రెడ్డి, ఆదినారాయణ, బొట్టు రమణ, సుధాకర, రవి తదితరులు పాల్గొన్నారు.

విశ్వసనీయతకు మారుపేరు జగన్

పీలేరు : విశ్వసనీయతకు మారుపేరు మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎ.టి. రత్నశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక పీఎల్ఆర్ అపార్ట్‌మెంట్ ప్రాంగణంలో వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో నాయకులు సర్పంచ్‌లు డాక్టర్ హబీబ్‌బాషా, చంద్రారెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, మహితాఆనంద్, అమరనాథరెడ్డి, చక్రధర్, కాలనీచిన్న, నాగరాజమ్మ, సఫూరా, చిన్నక్క, రాజేశ్వరి, రాజ్యలక్ష్మి, మధుసూదన్‌రెడ్డి, లోకనాథరెడ్డి, విక్టరీ, నారే వెంకటరమణారెడ్డి, షాకీర్, కంభం భాస్కర్‌రెడ్డి, అబీద్, మునీర్, నాగభూషణం, పి. ద్వారకనాథ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సదాశివ, నాగరాజనాయక్, ఇబ్రహీం, పెద్దోడు, దావూద్, సచిన్ పాల్గొన్నారు.

కలికిరిలో..

కలికిరి : మాజీ ముఖ్యమంత్రి, జననేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్‌సీపీ శ్రేణులు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కొర్లకుంట సమీపం శ్రీ సర్వోదయ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలో నల్లారితిమ్మారెడ్డి మిషన్ ఆవరణం, పల్లవోలు గ్రామం గడి, గుండ్లూరు, మహల్ తదితర ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్ చేసి పంచిపెట్టి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమాల్లో మైనార్టీ కమిషన్ చైర్మెన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ నల్లారి తిమ్మారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి, నాయకులు అఫూమోహిద్దీన్, రత్నశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఎస్టీడి హరి, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, రిజాయ్‌అహ్మద్, రిజ్వాన్, సర్పంచ్ గంగయ్య, హనీఫ్, ఎంపీటీసీ భోగేష్, మహేంద్ర రెడ్డి, రెడ్డెప్ప, నరేష్, ఇస్తియాక్, జునేద్, హసన్‌అలీ, ఇమ్రాన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంకొండ : గుర్రంకొండతోపాటు బోడిగుట్టలో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం గుర్రంకొండ బస్టాండులో పెద్ద ఎత్తున కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సమ్రీన్ ముక్తియార్, వైస్ ఎంపీపీ కరుణాకర్, మండల ప్రత్యేక ఆహ్వానితులు చంద్రశేఖర్, అప్పల్ల, ఎల్వీరమణ, రవి నాయక్, నక్కాచంద్రశేఖర్, నరసింహారెడ్డి, జగన్మోహన్, జమీర్, రెడ్డినరసింహారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మునీర్, రమేష్, గణేష్, కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకిపురంలో..

కలికిరి (వాల్మీకిపురం) : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలో వైఎస్సార్‌సీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతల శివానందరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ నీళ్ల భాస్కర్, జెడ్పీటీసీ సభ్యురాలు నిర్మలమ్మ, సర్పంచ్ గంగులమ్మ, ఉప సర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి, అబ్దుల్ కలీం, శ్రీధర్‌రాయల్, కువైట్ ఇబ్రహీం, చికెన్ మస్తాన్, జర్రావారిపల్లి సర్పంచ్ మునిభాస్కర, మాజీ సర్పంచ్ చంద్రశేఖర తదితరులు పాల్గొన్నారు.

పెద్దమండ్యంలో..

పెద్దమండ్యం : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆ పార్టీ నాయకులు శనివారం ఘనంగా జరుపుకొన్నారు. మండలంలోని తురకపల్లెలో సర్పంచ్ మొలక బయ్యారెడ్డి, మాజీ సర్పంచ్ మొలక సాంబశివారెడ్డి, మండల కన్వీనర్ మొఘల్ చాంద్‌భాషాల ఆధ్వర్యంలో మాజీ సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్దమండ్యంలో మాజీ జడ్పీటీసీ గుర్రం రమేష్, సర్పంచ్ సోదనపల్లె భాషా, ఎంపీటీసీ మంచూరి జయరాం ఆధ్వర్యంలో మాజీ సీఎం వైఎస్ జగన్ పేరుతో కేక్‌ను కట్ చేశారు. సర్పంచ్‌లు జింకా విశ్వనాథ, కంటి విశ్వనాథరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ ఖాదర్‌వలీ, జెఎస్‌వి కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, మాజీ సర్పంచ్ నజీర్‌అహ్మద్, వైఎస్సార్‌సీపీ నాయకులు కోసూరి రామక్రిష్ణ, గుర్రం రామచంద్ర, కేశవ, బోడిమాని రామిరెడ్డి, గుడిశ హరిక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

ములకలచెరువు : మండలంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున నిర్వహించారు. స్థానిక ములకలచెరువులో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మాదవరెడ్డి, జెట్పీటీసీ సభ్యులు మోహన్‌రెడ్డి, ఎంపీపీ సాయిలీలా, సర్పంచు రహమత్‌బీ కేక్ కట్ చేశారు. బురకాయలకోట, వేపూరికోట, సెంట్రల్‌స్కూల్, పెద్దపాళ్యం, కదిరినాథునికోట, నాయనచెరువుపల్లి, సోంపల్లి, దేవులచెరువు పంచాయతీల్లో సర్పంచులు, ఎంపీటీసీలు జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచులు మంజులా, రాంబాబు, మహబూబ్‌బాషా, వై. విజయమ్మ, సునీత, ఎంపీటీసీలు క్రిష్ణప్ప, రేష్మా, అయిషా, నాయకులు రవిశేఖర్‌రెడ్డి, చాంద్‌బాషా, జేసీబీ మంజునాథ్, మల్లికార్జునరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఉమామహేశ్వర్, ఉపేంద్ర, రెడ్డిమౌలాలి, కుల్‌దీప్ తదితరులు ఉన్నారు.

పెద్దతిప్పసముద్రం : రాష్ట్ర మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ప్రధానంగా కందుకూరులో భారీ కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. తుమ్మరకుంటలో స్కూల్ పిల్లలకు పలు రకాల వస్తువులను అందజేశారు. వైఎస్సార్‌సీపీకి చెందిన గ్రామ, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కేవీపల్లె : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని తిమ్మాపురం, గర్నిమిట్టలో ఘనంగా నిర్వహించారు. జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరమ్మ, నాయకులు వెంకటసిద్దులు, రామకొండారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, యర్రమరెడ్డి, నాగేశ్వర, రామ్మోహన, మురళి, రామాంజులు, వేణు, సుధాకర, వేణుగోపాల్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, యల్లయ్య, ఆంజినేయులు, జగదీష్, శ్రీనివాసులు, మహేష్‌రెడ్డి, గౌస్, నాగ పాల్గొన్నారు.

బి.కొత్తకోట : సంక్షేమ సారథి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జనం మెచ్చిన నాయకుడని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీపీ పాగొండ ఖలీల్ అన్నారు. శనివారం ఆయన జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ రామచంద్ర కేక్ కట్ చేశారు. వైస్‌ఎంపీపీ ఖాదర్‌వలీ, సర్పంచులు గిరిజ రఘునాథ రెడ్డి, నాగిరెడ్డి, పుష్పలత, రవికుమార్‌రెడ్డి, ఆదెన్న, ఎంపీటీసీలు ఈశ్వరమ్మ, రామసుబ్బారెడ్డి, ఎల్లప్ప, మాజీ డైరెక్టర్ అయూబ్, జేసీఎస్ కన్వీనర్ రెడ్డిహరి, రమేష్‌రెడ్డి మండల వ్యాప్తంగా నాయకులు హాజరయ్యారు. కాగా హౌసింగ్ సొసైటీ చైర్మన్ బలరాంరెడ్డి, కంచి కళ్యాణ్, కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆస్పత్రిలో రోగులకు పండ్లు, పాలు పంచిపెట్టారు. బీరంగి గ్రామం శంకరాపురంలో సర్పంచులు వెంకటరమణ, గిరిజ రఘునాథరెడ్డి, మాజీ సర్పంచు చింపిరి అమరనాథ రెడ్డి, కోఆప్షన్ నాసీర్ ఆధ్వర్యంలో మహానేత విగ్రహానికి నివాళులర్పించారు.

కలకడ : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినవేడుకలు కలకడ, కోన పంచాయతీలో ఘనంగా జరుపుకున్నారు. శనివారం కలకడలో కన్వీనర్ కమలాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో, కోన పంచాయతీలో సర్పంచ్ జల్లారాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఈశ్వర్‌నాయుడు, ఎంపీటీసీ సభ్యులు ముబారక్, సర్పంచ్‌లు జల్లా రాజగోపాల్‌రెడ్డి, రామచంద్ర, సింగల్‌విండో మాజీ అధ్యక్షులు వెంకట్రమణరెడ్డి, మోహన్‌రాజ్, నాయకులు నరసింహారెడ్డి, బాబురెడ్డి, యల్లప్ప, జిలానీ, కెఎస్‌మస్తాన్, కరీముల్లా, సద్దాం, ప్రత్యేక ఆహ్వానితులు జీవి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కురబలకోట : వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు మండలంలో శ శనివారం ఘనంగా నిర్వహించారు. నార్లపల్లె క్రాస్‌లో మండల కన్వీనర్ కోళ్ల వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈశ్వర్‌రెడ్డి, నులక మనోహర్‌రెడ్డి, ఎస్వీ రమణారెడ్డి, ఆర్కే కృష్ణారెడ్డి, ఎంపీటీసీ ఆనంద రెడ్డి, సోమిరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, చిన్నపరెడ్డి, మోహన్, రమేష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, విజయ్, ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

తంబళ్లపల్లె : మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకోనివ్వకుండా పోలీసులపై ఒత్తిడి తెచ్చి అడ్డుకొని కూటమి పాలకులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. శనివారం ఆయన స్వగృహంలో నాయకులతో జగన్ జన్మదిన సంబరాలు జరిగిన తీరుపై ఆరా తీశారు. ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబునాయుడు మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారం దక్కించుకున్నారన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిలో ముద్ర వేసుకున్న జగన్‌పై అభిమానాన్ని చెరపడం సాధ్యపడదన్నారు. మంచి రోజులు మళ్లీ వస్తాయని, ప్రజలే ఈ కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారన్నారు.



కందుకూరులో కేక్ కట్ చేస్తున్న దృశ్యం



ములకల చెరువులో ..



పెద్దమండ్యంలో ..



బి.కొత్తకోటలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



కలకడలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు

ఘనంగా అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం

పీలేరు : స్థానిక కోటపల్లె మార్గంలో షీ దివ్య యోగ శిక్షణ కేంద్రంలో అంతర్జాతీయ మొదటి ధ్యాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పలువురు విద్యార్థులు ధ్యానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షీ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి.వి.ఎస్. లక్ష్మీ మాట్లాడుతూ ప్రతి ఏటా జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకునే విధంగా డిసెంబర్ 21న అంతర్జాతీయ ధ్యాన దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించడం హర్షణీయమన్నారు. ధ్యానంతో విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెంపొందుతుందని తెలిపారు. కార్యక్రమంలో రాయల సుధాకర్, యోగా మాస్టర్ పగడాల చంద్రశేఖర్, శోభారాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మల్లయ్యకొండపై ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

తంబళ్లపల్లె : వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మల్లయ్యకొండను సందర్శించారు. పూజారులు ఈశ్వరప్ప, మల్లికార్జున ఎమ్మెల్యేకి స్వాగతం పలికారు. పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామి దర్శనం కల్పించి సంప్రదాయబద్ధంగా తీర్థప్రసాదాలు అందజేశారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఆయురోగ్యాలు ప్రసాదించాలని స్వామి వారికి మొక్కుకున్నట్లు తెలిపారు. నాయకులు భాస్కర్‌రెడ్డి, రమణారెడ్డి, మైనుద్దీన్ ఉన్నారు.

స్వమిత్ర సర్వే వేగవంతం చేయండి

పెద్దతిప్పసముద్రం : స్వమిత్ర సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి బాలక్రిష్ణారెడ్డి ఆదేశించారు. శనివారం ఆయన మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, రెవెన్యూ సర్వేయర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ ఇప్పటికే మూడు గ్రామాల్లో సర్వే పూర్తి అయిందన్నారు. సర్వే సమయంలో అధికారులు గృహాల వద్దకు వెళ్లి జియో ట్యాగింగ్ చేసే ముందుగా గృహ యజమానితో చర్చించి సర్వే గురించి క్షుణంగా విశదీకరించాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ అబ్దుల్ కలాం ఆజాద్, డీఎల్పీవో నాగరాజు ఉన్నారు.

అన్న ప్రసాదం వితరణ

కలికిరి(వాల్మీకిపురం) : కలికిరి మండలం నగిరిపల్లికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి వాల్మీకిపురం నారాయణ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని అన్న ప్రసాదం వితరణ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో నిరు పేదలు, అనాథలు, వికలాంగులు, వైద్యం కోసం వారికి సుమారు 400 మందికి శనివారం మధ్యాహ్నం అన్నప్రసాదాలు ఆయన అందజేశారు.

శ్రీలక్ష్మీనరసింహుడికి విశేష పూజలు

గుర్రంకొండ : మండలంలోని తరిగొండ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి శనివారం టీటీడీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామునే స్వామివారికి పలు రకాల నైవేద్యాలు సమర్పించి అభిషేకాలు, అర్చనలు చేశారు. తోమాల సేవ, ఏకాంతసేవ కావించారు. ఈసందర్భంగా స్వామివారిని పలురకాల రంగుల పుష్పాలతో అందంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని స్వామివారిని సేవించుకొన్నారు. అర్చకులు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

కేవీపల్లె : విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ చిన్నరెడ్డెప్ప అన్నారు. శనివారం మండలంలోని చిన్నకంభిరెడ్డిగారిపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో బాలల హక్కులు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి మంచి క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని సూచించారు. సమాజంలో జరిగే అసాంఘిక కార్యకలాపాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. జూదం, గంజాయికి బానిస కాకుండా దూరంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్గో సేవలు సద్వినియోగం చేసుకోండి

పీలేరు రూరల్ : కార్గో డోర్ డెలివరీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని డీఎం కుమార్ అన్నారు. డోర్ డెలివరీ మాసోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక ఆర్టీసీ బస్సులో ప్రయాణికులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యంలో 80 ప్రాంతాల్లో ఆర్టీసీ కార్గో సేవలు నడుపుతోందన్నారు. క్రిస్మస్, నూతనసంవత్సరం, సంక్రాంతికి దుస్తులు, ఇతర వస్తువులు పంపడానికి ఆర్టీసీ అతి తక్కువ ధరలతో 24 గంటల లోపు డోర్ డెలివరీ చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బస్టేషన్ మేనేజరు బాబునాయక్ పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన

కలికిరి : వినియోగదారుల హక్కుల వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో వినియోగదారుల న్యాయపాలనకు వర్చువల్ విచారణలు, డిజిటల్ సౌలభ్యం అనే అంశంపై జిల్లా వినియోగదారుల కౌన్సిల్ మెంబర్, పరివర్తన స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు అమరనాథ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

వైఎస్సార్ సీపీ కార్యకర్తకు ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మదనపల్లె : అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్సార్ సీపీ సీనియర్ కార్యకర్త రామకృష్ణకు, జగనన్న జన్మదినం సందర్భంగా రూ.25వేల ఆర్థిక సాయం అందించి వైఎస్సార్ సీపీ నాయకులు పెద్ద మనస్సును చాటుకున్నారు. మండలంలోని పోతబోలు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త రామకృష్ణకు హార్ట్ ఆపరేషన్ జరిగింది. వైద్యానికి డబ్బులు అధికంగా ఖర్చు కావడంతో అతడి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది. దీంతో స్పందించిన వైఎస్సార్ నాయకులు మదనపల్లె మండల ఎంపీపీ రెడ్డెమ్మ, వెలుగుచంద్ర, సీటీఎం సర్పంచ్ ఆనందపార్థసారథి, విజయ్‌కుమార్, వి.జి.ఆనంద్, రమేష్‌బాబు, రాము, శివారెడ్డి, సునీల్‌మోహన, అంబేద్కర్ చంద్రశేఖర్, శ్రీనివాసులు తదితరులు రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని ఆయన ఇంటికి వెళ్లి అందజేశారు. వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పార్టీ సీనియర్ కార్యకర్తకు అండగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. తమలాగే పార్టీ పెద్దలు రామకృష్ణ కుటుంబానికి తమవంతు సాయం అందించాలని వినతిచేశారు.